జై గోమాతా! జై పంచగవ్య!!

మన హిందూ సాంప్రదాయంలో, ధర్మ శాస్త్రాలలో, పురాణాలలో, ఇతిహాసాలలో "గోవు"కు ఉన్నస్థానం మరియొక దానికి లేదనుటలో అతిశయోక్తి లేదు. గోవు మానవునకు అనేకానేక విధములుగా ఉపయోగపడుటయే గాక, కన్నతల్లి తనబిడ్డను ఎంత జాగరూకతతో సంరక్షించుకొంటుందో అలా సంరక్షిస్తుంది. అందుకే గోవును, తల్లితో సమానంగా "గోమాత" అని పిలుస్తున్నాం. ప్రతిజీవి మాతాపితరుల శ్రుశ్రూషచేసి తమ ఋణం తీర్చుకొనుట సాధరణ ధర్మం. మరి మానవుల కోరికలు తీర్చి, సదా ఆయురారోగ్యాలతో కాపాడే గోమాతను రక్షించడం, శుశ్రూష చేయడం మన ధర్మం కదా!

**గోవును ఎందుకు పూజించాలి:** ముప్పది మూడు కొట్ల దేవతలు గోవు యొక్క శరీరమంతా వ్యాపించియుంటారు. ఘోరమైన వైరిణీ నదిని దాటించు నావయని మన విశ్వాసము. గోవును పూజిస్తే ముప్పది మూడు కోట్ల దేవతలను పూజించినపుణ్య ఫలము లభిస్తుంది. గోవుకు ఆహారం పెట్టినట్లైన అందరి దేవతలకు ఆహారం అందించిన ఫలితం లభిస్తుంది. గోవుకు ప్రదక్షణ చేసిన భూ ప్రదక్షిణ చేసిన ఫలితం లభిస్తుంది. కాబట్టి గోవును పూజించాలి.

**గోవును ఎందుకు రక్షించాలి:** ఆవు ద్వారా పంచగవ్యాలు లభిస్తాయి. పంచగవ్యాలు పాలు, పెరుగు, నెయ్యి, మూత్రము, మయము, ఇవి ఎన్నో ఔషదగుణాలు కల్గి మానవజాతికి ఎంతో ఉపకరిస్తాయి, మేలు చేస్తాయి. ఆవు సంచరించే ప్రాంతం వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుంది. ఇవి అమెరికా జర్మనీ దేశాలలో పరిశోధనలతో తెలిసినవి. ఈ దేశంలో మన ఋషులు, మునులు తెలిపిన విషయాలు, అవి మూఢ నమ్మకాలు, అశాస్రీయమైనవిగా కొంతమంది అజ్ఞానంతో త్రోసిపుచ్చుతున్నారు.

**ఆవుపాలు:** ఆవుపాలతో ప్రొటీనులు, వాసా, కార్బోహైడ్రేడ్స్. ఖనిజాలు, విటమినులు, తగుపాళ్ళలో లభిస్తాయి. కాల్షియమ్, సోడియం, మెగ్నిషియం, పొటాషియం, క్లోరిన్ మొదలైన లోహములున్నవి. ఎ,బి,సి,డి,ఇ, విటమినులు తగుపాళ్ళలో నున్నందున మంచిశక్తినిస్తాయి. ఆవుపాలు, నెయ్యిలో అణుబాంబు విషము నిరోధించే శక్తి కలదు. ఆవుపాలలో STRONTIRIN తత్వమున్నది. అది అణువికిరణము నిరోధించగలదు. ఆవుపాలు శుద్ధమైనవి. పోషక విలువలున్నవి. చంటి పిల్లల తల్లులు, గర్భవతులు, బలహీనులు, అనారోగ్యంగా ఉన్నవారు, వృద్ధులు అందరు సేవించవచ్చును. ఆవుపాలలో సెరిబ్రోయిడ్ తత్వమున్నదువల్ల మానసిక,బుద్ధి,వికాసములకు తోడ్పడును. ఆవుపాలు చలవ చేస్తాయి అందుచే పిత్త వికారములు తొలగును. అల్సర్, ఎసిడిటి, దాహం, వేడి శరీరమున్నవారికి ఆవుపాలెంతో శ్రేష్ఠమైనవి. జలోదర వ్యాధి గ్రస్తులు ఆవుపాలు సేవించిన వ్యాది ఉపశమించును. ఆవుపాలు, పెరుగు, మీగడలందు పౌష్టికత మిన్న వాటిని సేవించుట వలన పూర్తి ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పొందవచ్చును. ఆవు పాలతో తయారైన మిఠాయిలు, ధాతు వర్ధనం, వీర్యవర్ధనం, కాంతి వర్ధనకారులు.

## భారతీయ ఔషధ విజ్ఞాన పరిషత్ అనుసారము

ఆవుపాలలో విటమిన్ ఎ-100 ఆవునేతిలో విటమిన్ ఎ-1900, ఆవుపాలకోవాలో విటమిన్ ఎ-400 యూనిట్లు ఉన్నట్లు తెలిపినారు. గేదెపాలకోవాలో అట్టివి ఏమిలేవు. ఆవు నెయ్యి హోమం చేసిన ఆ పొగ ఎంతవరకూ వ్యాపిస్తుందో అంతవరకూ కీటాణువులు నశిస్తాయి. కృత్రిమ వర్షం కురిపించటానికవసరమైన "ప్రోపలీయన్ గేస్" ఆవునెయ్యి హవనం చేయుటవల్ల వచ్చును. బియ్యము ఆవునేతిలో కలిసి హోమం చేయుట వలన యిథలిన్ ఆక్సైడ్, ప్రోపలిన్ ఆక్సైడ్, ఫార్మాజాయాసిడ్ వాయువులు వెలువడును. ఈ వాయువులు జీవాణు రక్షణకు ఉపయోగపడతాయి.

ఆవుపేడతో చేసిన పిడకలు మండించినపుడు మెధ్లిన్, ఫినాయిల్, ఆమోనియా, ఫార్మెలిన్ వాయువులు వచ్చును. వీటి ఉపయోగములు గూర్చి ప్రయోగములు జరుగుచున్నవి. ఆవు నెయ్యి హోమం చేయుట వలన కార్బన్‌డైయాకైడ్ ఉత్పత్తి తగ్గును. కఫ, పిత్త, వాతములు సమముగా ఉంచుగుణమున్నందున ఆరోగ్యవంతులై ఉంటారు. ఆవునెయ్యి, ముప్పొద్దుల ముక్కులోవేసుకొనిన ముక్కుసంబంధ బాధలు తొలగును. లేత పసుపు రంగు ఆవుపాలకు మాత్రమే ఉంటుంది. ఇది కెరోటిన్ అనే పదార్థము వల్ల వచ్చును. ఈ రసాయనం గొంతు, ఊపిరితిత్తులు, మూత్రావయవములలోని సున్నితమైన పొరలను పటిష్టంచేసి క్యాన్సర్‌వ్యాధిని నిరోధించును. వీటివల్ల విటమిన్ ఎ ఉత్పత్తిఅయి కంటి సంబందమైన రేచీకటి మొదలైనవి నిరోధించబడును.

హృద్రోగనివారణకు- మినపపిండి, 10గ్రా॥ గుగ్గిలం, 10గ్రా॥ ఆరండ్‌వే తైలం, 10గ్రా॥ తాజాగా తీసిన ఆవు వెన్న కలిపి లేపనం తయారు చేసి ఉదయం సాయంత్రం ఒక నెలరోజులు మర్ధనాచేసిన హృదయ (గుండె) సంబంధమగు నొప్పులు తగ్గును. ఆవు వెనుపూస (వెన్నెముక) లో సూర్యకేతు అనునాడి ఉన్నది. ఈనాడి సూర్యరస్మిలో చైన్యమై పాలులో బంగారు వర్ణం వచ్చును. ఈ స్వర్ణ తత్వం రోగనాశన కారిణి, విషకీట సంహారిణి ఈ స్వర్ణతత్వం ఏ ఇతర పాలలోనూ ఉండదు. ఆవు ఎల్లప్పుడూ సూర్యరశ్మిలో ఉండడానికి ఇష్టపడుతుంది. గేదె నీడని కోరుకుంటుంది. ఆవుపాలు సర్వ రోగనాశిని.

**ఆవుమజ్జిగ:** సారాయి, బ్రాంది, గంజాయి, హిరాయిన్ మొదలగు మత్తుపదార్ధముల తీవ్రతను తగ్గించును. ఆవుపాలు మూడుపూట్లా తీసుకొనిన టి.బి. నివారణ జరుగును. మలేరియా నివారణకు 400గ్రా॥ పాలు విరగగొట్టి ఆ విరుగుడు పంచదార కలిపి మదించి వాడిన జ్వరనివారణ కలుగును. ఆవుపాలలో కొలస్ట్రాలు లేనందున గుండెకు, రక్తమునకు ఏ విధమైన నష్టమూ ఉండదు. ఆవుపాలలో యమ్.డి.జిజైజ ప్రొటీనులు ఉన్నందున కేన్సర్ నిరోధించునని, వి.వి.కె. పశువిజ్ఞాన్ PRAY RONALD వివరించారు. ఆవుపాలలో అదే నెయ్యి కలిపిన వేడి వేడి హల్వా కలిపితిన్నట్లైతే కేన్సర్ తగ్గుతుంది. గ్రహణి వ్యాధి నివారణకు 11 కిస్‌మిస్ పళ్ళు, ఆవుపాలలో నానబెట్టి వానిని తినాలి. నానబెట్టిన పాలు కూడా త్రాగాలి. పంచదార కలుపరాదు. పదకొండు రోజులు ఈ విధంగా చేస్తే వ్యాధి నివారింపబడును. అయిదు కిస్‌మిస్ పళ్ళు అయిదు ఎండు ద్రాక్షపళ్ళు ఆవుపాలలో నానబెట్టి మలేరియా రోగి ఉదయం తిన్నట్లయిన వ్యాధి తగ్గును వ్యాధిముదిరిన 10గ్రా॥ సొంటి చూర్ణం కూడా కలిపి తిన్నట్లయిన వ్యాధి దూరమౌను.

గర్భవతులైన స్త్రీలు ఆవుపాలు త్రాగుతూ భక్తితో పూజించి ప్రతీరోజు గోప్రదక్షణ చేసినట్లైన వారి గర్భవాత దోషంపోతుంది. ఆరోగ్యవంతులు, గుణవంతులు, బుద్ధిమంతులు, యోగ్యులైన సంతానాన్ని పొందుతారు. సుఖప్రసవంకూడా కలుగుతుంది. ఆవు యొక్క రంగును బట్టిపాలలో విశేష గుణములున్నాయి. ఎరుపు ఆవుపాలు పిత్తాన్ని హరిస్తాయి. తెల్ల ఆవుపాలు కఫాన్ని నాశనం చేస్తాయి. ఎరుపు, నీలపు రంగు రంగుల ఆవుపాలు వాతనాశనకారి. గోమూత్రం సంజీవని లాంటిది. 24 ఔషద గుణాలున్నాయి. నూట ఎనిమిది వ్యాధులకు పరమౌషధము. అన్ని రోగములూనిరోధించుకొన వచ్చును. మాన్యులు శ్రీబాపూరావు సర్‌దేశాయిగారిచేం రచించబడిన గోమూత్రం పరమౌషధం. అనే గ్రంధం నుండి వివరాలు పొందవచ్చును. విదేశీ ఆవులు దేశీయ ఆవులంత మహత్యము కలవికావు. కారణం అవి సంకరజాతి ఆవులు, అవి కృత్రిమ గర్భోత్పత్తి వల్ల అంటే ఆవు ఇతర జంతువుకు కృత్రిమంగా వచ్చిన సంతతి, అవి పాలు ఎక్కువ ఇస్తాయి కాని ఇన్ని ఔషధ గుణాలు లేవు. జర్సీ ఆవుపాలు వల్ల కేన్సర్ వచ్చే అవకాశముందని అమెరకా పరిశోధకులు వెల్లడించినారు. దేశీయ ఆవుల పంచగవ్యాలు మాత్రం వాడండి. గుజరాతీ ఆవులు కూడా రోజు 40లీటర్ల పాలనిచ్చేవి ఉన్నవి. వాటిని మనంవృద్ధి చెందించవచ్చును.


అమెరికా వ్యవసాయ పరిశోధనశాలవారు ముద్రించిన **Cow is wonderful Laboratary** అనే పుస్తకం ద్వారా ఎన్నో వివరాలు తెలుసుకోనవచ్చును. జర్మనీ శాస్త్రవేత్త డా॥ జోసిన్ వేల్పు భారతదేశంలో మూడు మాసములు గ్రామములలో తిరిగి పరిశోదించి ఎన్నో వివరాలు తెలియజేస్తూ పల్లెలో గోసంతతి ఎప్పుడైతే తగ్గుతుందో అప్పుడు పల్లెప్రజలు పల్లెలు విడిచి పట్నాలకు చేరతారని వక్కాణించినారు. అదే ఇప్పుడు జరుగుతున్నది. మాన్యులు శ్రీ బవన్‌లాల్ కొటారి అఖిల భారత గోరక్షక సమితి అధ్యక్షులు "గో సంపదయే గ్రామోదయమ్" అనే పుస్తకంలో పంచగవ్యాల అద్భుత గుణాల గురించి వివరంగా తెలిపియున్నారు. మాన్యులు శ్రీ హుకుంచంద్ సావలా అఖిల భారతీయ గోరక్ష సంఘటనా మంత్రా గారు వారి "జై పంచగవ్య" అనే పుస్తకంలో పంచగవ్యాల అద్భుత గుణాల గురించి వివరంగా తెలిపియున్నారు.

గోమయము, మూత్రములతో (N.P.K.) నత్రజని, భాస్వరము, పొటాష్ పుష్కలంగా ఉండే ఎరువులను తయారు చేసుకొనవచ్చును. మానవహానికరముకాని సస్యరక్షణమందులు తయారుచేసుకొనవచ్చును. మానవోపయోగకరమైన ఎన్నో పదార్థములు తయారుచేసుకొనవచ్చును. పండగలు, శుభకార్యముల సంధర్భంగా ఆవులకు మేతపెట్టండి. గోశాలకు ధనసహాయం చేయండి. గోవధశాలలకు తరలించే ఆవులను నిరోధించి ఆవులను పోషించే గోశాలలకు తరలించి గోమాతను రక్షించండి. గోవధలను నివారించండి.

గోసంరక్షణ శాల ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వారిచే నడుపబడుచున్నది. ప్రస్తుతము 175 గోసంతతి శ్రీవారి గోశాల యందు పోషింపబడుచున్నది. అట్టి గోసంరక్షణలో మీరు కూడా భాగస్వాములుకండి. గోవులకు ఆహారము (గడ్డి,తౌడు,దాణా) రూపములోగాని వదాన్యులైన దాతలు పరిమితి లేకుండగా సమర్పించవచ్చు. ధన రూపవిరాళములు ఫిక్సడ్ డిపాజిట్ చేసి వడ్డీ సొమ్ము గోసంరక్షణ కోసం ఉపయోగించబడును. మీ విరాళములు కార్యనిర్వహణాధికారి, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం, ద్వారకాతిరుమల, వారిపేరున నగదు మనిఆర్డరు చెక్కు మరియు డి.డి. రూపములలో సమర్పించవచ్చును. మీరు కూడ గోసంరక్షణలో భాగస్వాములవండి. శ్రీవారి కృపకు పాత్రులువండి. రూ. 116/- ఆపై ఎంతైనా చెల్లించితే సంవత్సరములో దాతలు కోరిన ఒకరోజు గోపూజ మరియు స్వామివారి పూజ జరిపించబడును.

హెచ్చరిక : ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేద చట్టం 1977 ప్రకారం ఈ రాష్ట్రంలో ఆవులను చంపుటనేరము.

ఈ కరపత్రంలోని విషయాలు మీరు చదవండి ఇతరులచే చదివించి గో భక్తులను పెంచి, గోవుతను రక్షించి పూజించండి.



# గోసంరక్షణ పథకము

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి)

పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534 426

**శ్రీ ఎస్.వి. సుధాకరరావు**
ఫౌండర్ ట్రస్టీ మరియు అధ్యక్షులు

**శ్రీ ఎస్.వి.పి.జె. గోపాలరావు**
ఫౌండర్ ట్రస్టీ

**కార్యనిర్వహణాధికారి**

ఫోన్స్ : ఆఫీస్ : 08829-271427, టెంపుల్ : 271469, ఇ.ఒ : 271436

www.dwarakatirumala.org email: eo_dwarakatirumala@yahoo.co.in

OM OFFSET PRINTERS, KGM. 08744-242123, 98481 42123.



# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి) పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

## గోసంరక్షణ పథకము

